మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



### ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్

# ఉద్యోగ నియమకాల భర్తీ వాయిదా..



జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి మే 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియమకాల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ 11, ఆఫీసు సబార్డినేట్ 09, ల్యాబ్ అటెండెంట్ 03 థియేటర్ అసిస్టెంట్ 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తూలను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్ 694, ఆఫీసు సబార్డినేట్ 1533, ల్యాబ్ అటెండెంట్ 204, థియేటర్ అసిస్టెంట్ 04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీన నిర్వహించాల్సి న ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తుల చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

# అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలి...

**- నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్**



సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారం వేళ గ్రామాలు, పట్టణాల్లో అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని నాగర్‌కర్నూల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి ఎక్సైజ్ అధికారులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బార్లు, మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, రోజు వారి మద్యం అమ్మకాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు సమయపాలన పాటించాలని, 10 గంటల తర్వాత అమ్మకాలపై అధికారులు నిఘా చేపట్టి ప్రతేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం అమ్మకాలు, షాపులకు వెళ్లే సరుకు, రవాణా తదితర వాటిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అధికారులు నిరంతరాయంగా తనిఖీలు చేపడుతూ ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి అధికారులు తదితరులు ఉన్నారు.

### గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోసం

# పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు...

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...**



పరీక్ష నిర్వహణ సెంటర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిది మే 1 ప్రభాతవార్త :** జూన్ 9వ తేదీన నిర్వహించే గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్ పీఎస్సీ గ్రూప్ -1 నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయనున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మర్రికుంటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, చాణక్య హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం కోసం ఆయా పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై అక్కడి అధికారులతో ఆరా తీశారు. సీసీ కెమెరాలను, కంప్యూటర్లు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని కనీస సౌకర్యాలపై ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, చీఫ్ సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకుడి తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 01 ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలను మొదటి విడత తనిఖీలో భాగంగా, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి తనిఖీ చేశారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని రూమ్ నం. 30లో అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎన్నికల వ్యయ పరిశీలకులు, నోడల్ టీం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల, సహాయ వ్యయ అధికారులతో అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం, బ్యాంక్ స్టేట్మెంట్లు, ఎన్నికల వ్యయ చెల్లింపులు, ఓచర్లు, సంబంధిత ఏ,బి,సి వ్యయ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.

## కేంద్రమంత్రికి ఘన సన్మానం...



కేంద్రమంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 01 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా కేంద్ర సమాచార పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు మురగన్ వ్యవహరిస్తున్నారు. బుధవారం ఎన్నికల ఇన్‌చార్జిగా కేంద్ర సమాచార పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు మురగన్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కేంద్రమంత్రిని సన్మానించిన వారిలో కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, జూలూరి బాలస్వామితో పాటు వెల్దండ మండల నాయకులు ఉన్నారు.

# కార్మిక శ్రమ లేనిదే.. ఏ పని జరగదు..!





మాట్లాడుతున్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

## మేడే వేడుకల్లో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, హాజరైన మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



జెండావిష్కరణలో పాల్గొన్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 01 ప్రభాతవార్త :** కార్మిక శక్తి, కార్మిక శ్రమ లేనిదే ఏ ఒక్క పని పూర్తికాదని, వ్యవసాయ రంగం మొదలుకొని భవన నిర్మాణ రంగం తదితర రంగాల్లో కార్మిక శ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడే వేడుకలు మహబూబ్‌నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో న్యూటౌన్ సమీపంలో పార్టీ కార్యాలయంలో కార్మిక దినోత్సవంలో (మేడే) మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడాలని, కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ సమక్షంలో కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు. కార్మికులకు తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు డిసిసిబి వైస్ ఛైర్మన్ కోరమోని వెంకటయ్య, 2 వేలు సంవత్సరం మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరసింహులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

**హక్కులకై పోరాడుదాం సిఐటియు డిమాండ్**

**మహబూబ్‌నగర్‌లో కార్మికుల ర్యాలీ**

మహబూబ్‌నగర్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలో 20 సెంటర్లలో జెండా ఆవిష్కరణ చేశారు. మున్సిపల్ టౌన్ హాల్ నూతన భవనంలో మేడేసభ నిర్వహించారు. మున్సిపల్ టౌన్‌హాల్ నుంచి గడియారం చౌరస్తా చుట్టూ ర్యాలీ నిర్వహించి అనంతరం సభ ఏర్పాటు చేశారు. సభను ఉద్దేశించి సిఐటియు సీనియర్ నాయకులు కిల్లెగోపాల్, సిఐటియు మెడికల్ రిప్రజెంటేటివ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్‌భట్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టిఎస్ఆర్‌టిసి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ హక్కుల కోసం కార్మికవర్గం ఐక్యపోరాటం చేస్తేనే హక్కులు నిలబడతాయని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. నేటి పాలకవర్గాలు బిజెపి మోడీ ఉన్న హక్కులను హరించాడని పని గంటలు పెంచడం, వేతనాలు తగ్గించడం, వేధింపులు, పని భారం పెంచాడని, రోజుకు 178 రూపాయలుగా వేతనం నిర్ణయించాడని, దేశసంపద సృష్టించే కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని విమర్శించారు. కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు సంపదను దోచిపెట్టి ప్రభుత్వ రంగాలను క్రిడ్‌ప్రోకో ద్వారా నీకెంత నాకెంత అనే పద్దతిలో ప్రభుత్వ వ్యవహారం ఉందని, అవినీతికి నిలయంగా బిజెపి ప్రభుత్వం ఎలక్ట్రో బాండ్లను సృష్టించి ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి పార్టీగా బిజెపి మారిందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్ ఈఎస్ఐ, బోనస్ గ్రాటిటీ తదితర హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షులుగా సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ఇందులో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, అమాలీస్ నాయకులు గోనెల నాగరాజు, గోవర్ధన్, గోనెల ఆంజనేయులు, సిడబ్ల్యుసి యూనియన్ నాయకులు కేశన్న, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిఐటియు టౌన్ కన్వీనర్ రాజకుమార్ వందన సమర్పణ చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

### రాజకీయ పక్షాల సమక్షంలో అదనపు

# బ్యాలెట్ యూనిట్ల సేకరణ:జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల్ ప్రతినిధి మే 1 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సేకరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గల పాత ఈవీఎం గోడౌన్ నుండి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అదనంగా అవసరమైన (896)బ్యాలెట్ యూనిట్లు తీసుకుని మొదటి విడత చెకింగ్ ప్రక్రియ 6 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామ్‌చందర్, తాహసిల్దార్లు వెంకటేశ్వర్లు, మంజుల, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకుడు నరేశ్, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు కలెక్టర్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లు పార్లమెంటు ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 3,4 మరియు 5వ తేదీలలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ 79 గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అలాగే 80 అలంపూర్ ఎస్సి అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని జి-45 జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ అర్హత గల వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# చెరువులను మాయం చేస్తున్న భూ కబ్జాదారులు..!

### బఫర్ జోన్‌లో దర్జాగా కట్టడాలు





బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు చేస్తున్న దృశ్యం

**బాలనగర్, మే 01 ప్రభాతవార్త :** భూ కబ్జాదారులు చెరువులు, కుంటలను కూడా వదలడం లేదు. పూర్వకాలంలో ఎంతో ముందు చూపుతో నిర్మించిన పలు చెరువులు, కుంటలను, భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జా చేసేస్తున్నారు. ఫలితంగా భావితరాలకు అక్కడ చెరువులు, కుంటలు ఉన్నాయని తెలిసే పరిస్థితి కూడా లేకుండా పోతుంది. ఇప్పటికే చాలా చెరువులు, కుంటలు, వెంచర్లలో కలిసిపోయి కనీసం అక్కడ చెరువులు ఉన్న దాఖలాలు కూడా లేకుండా మార్చేశారు. బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవపల్లి గ్రామ శివారులో గల అల్లోని చెరువు బఫర్ జోన్‌లో నీరు నిల్వ ఉండే ప్రాంతంలో మట్టి నింపి దాదాపు 200 మీటర్ల పొడవు ప్రహరీగోడ నిర్మాణం ప్రారంభించారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ తతంగం అంతా అధికారుల సహకారంతోనే జరుగుతున్నట్లు మత్స్యకారులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

### వైద్యులు నిర్లక్ష్యం

# వహిస్తే చర్యలు తప్పవు...

**- ఆసుపత్రి అకస్మిక తనిఖీ**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



ఆసుపత్రిలో రోగులను పరీక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట, మే 01 ప్రభాతవార్త:** వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి విచ్చేసిన రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహించి సకాలంలో వైద్యాన్ని అందించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరించారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరికొందరు రోగులకు ఎమ్మెల్యే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం విచ్చేసిన రోగులను అప్యాయతగా పలుకరిస్తూ వారికి వచ్చిన రోగాలను నయం చేసేందుకు తగిన చికిత్సలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్‌లో సదుపాయాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# చర్మకారుల జీవితం దుర్భరమయం..

ఎన్ని ప్రభుత్వాలు మారిన
చర్మ కార్మికులను విస్మరిస్తూనే ఉన్నాయి
కొన్ని దశాబ్దాల కాలంలో
కీరు జోడులకు భలే జోరు
రోజు 500 రూపాయలు రావడం గగనం
కాంగ్రెస్ గవర్నమెంట్
ఆదుకుంటుంది అన్న ధీమా..



**వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త:** దశాబ్దల కాలంగా చర్మ కార్మికులు తయారు చేసిన చెప్పులను, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పొలాలకు వెళ్లేవారు, దినసరి కూలీ చేసుకునే వాళ్లు విపరీతంగా వాడే వాళ్లు ప్రస్తుత ఆధునిక కాలంలో సాఫీగా సాగే చర్మ కార్మికుల జీవితాలు నేడే పనిలేక దుర్భరంగా తయారైంది. చర్మ కార్మికుల కోసం ప్రభుత్వాలు తమ వంతు చేయూతనిచ్చి ఆర్థికంగా బలోపేతం చేయడానికి తోడ్పాటు అవుతుందేమో అనుకుని భావించితే వారిని పట్టించుకునే నాథుడు కరువయ్యారు. ప్రస్తుతం జిల్లాలోని 14 మండలాల్లోని సుమారు వందల సంఖ్యలో చెప్పులు కుట్టుకుంటూ జీవనం వెలతీస్తున్న వాళ్లు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. పూర్వం రోజుల్లో కిర్రు జోడులకు బాగా డిమాండు ఉండేది. రోజుకు కనీసం వెయ్యి రూపాయలు చొప్పున సంపాదన వచ్చేది. కానీ పరిస్థితులు మారడంతో మార్కెట్లో వివిధ మోడల్స్‌తో చెప్పుల తయారీ సంస్థలు తయారు చేసే విధానంలో మార్పులు రావడం వల్ల ప్రజలు తోలు చెప్పులను, సోలాపూర్ చెప్పులు, చర్మ కార్మికులు తయారు చేసే చెప్పులు వినియోగంలోకి లేకుండా పోతుందని చర్మ కార్మికులు వాపోతున్నారు. తాతలు ముత్తాతలు నేర్పించిన వృత్తిని పరమావధిగా పెట్టుకుని వృత్తిని వదలలేక ఇతర పనుల్లో నైపుణ్యం లేక న్యాయస్థితిలో పూట గడవని పరిస్థితి నెలకొంది. కాలమానంలో అడ్వాన్స్ టెక్నాలజీ వల్ల ప్రజలు ఫ్యాషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో రోజువారీగా వంద రూపాయలకు కూడా రాని పరిస్థితిలో చర్మ కార్మికులు ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రబ్బర్ తయారు సంస్థ వల్ల ముప్పు...**

గతంలో తోలు చెప్పులు అంటే దొరల కానుంచి పాలేరు వరకు ఒక రకమైన మోజుతో ఉండేది. కాలగమనంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల క్షేత్రస్థాయి నుంచి ప్రతిదీ ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులే దర్శనమిస్తున్నాయి. దానికి తోడుగా రబ్బర్ వినియోగం రబ్బరు తయారు చేసే కంపెనీలు మార్కెట్లో కోకోనలుగా ఉండడంతో తక్కువ ధరతో ఎక్కువగా వినియోగించడం వల్ల తోలు చెప్పులు తయారు చేసే కార్మికులకు విపరీతమైన నష్టం కలుగుతుంది. నిజానికి ప్లాస్టిక్ రబ్బర్ వల్ల మనుగడకు ఇబ్బందిగా ఉన్నప్పటికీ ప్రజలు దానికి సంబంధించిన ఏవి పట్టించుకోవడం లేదు. చేతివృత్తులతో తయారు చేసే ఏ వస్తువైనా కొంతకాలం వరకు వినియోగంలో ఉంటుంది. కానీ ప్రస్తుతం వాడుకలో ఉన్న రబ్బర్ ప్లాస్టిక్ వల్ల తయారయ్యే వస్తువులపై మొగ్గు చూపడం వల్ల వినియోగం అవుతుంది. కానీ వాటి వినియోగం ఎత్తుకోవడం వల్ల చేతి వృత్తుల వారికి బతుకు భారంగా మారుతుందని వాపోతున్నారు. ఒక పూట తింటే మరోపూట పస్తులున్నా పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు చేతి వృత్తుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి . కుల వృత్తులతో జీవనం పొందే చాలా మందికి ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పలువురు కోరుతున్నారు. కానీ చర్మకారులను ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు విస్మరిస్తూనే ఉన్నాయని, గత ప్రభుత్వంలో దళిత బంధు స్కీమ్ వస్తుందని ఆశించినప్పటికీ క్షేత్రస్థాయిలో పార్టీల వర్గాలకు సంబంధించిన వారికి కేటాయించడం వల్ల నిజమైన లబ్దిదారులు అయినా చర్మ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో తీరు నష్టం వాటిల్లతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నారు. గతం ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందినప్పటికీ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చర్మ కార్మికులను పట్టించుకోలేదని, ఇప్పటికైనా వారిని గుర్తించాలని విన్నవించుకుంటున్నారు.

**అభిప్రాయం**



కాశీం నగరం నాగన్న మాట్లాడుతూ రోజు గడవడం చాలా కష్టంగా ఉంది. దీనికి తోడుగా ఎండలు బాగా మండుతున్నాయి. వచ్చే వాళ్ల చాలా సంఖ్య చాలా తక్కువగా అయిపోయింది. రోజువారి జీవనం గడవడం చాలా కష్టంగా మారుతుంది. మా యొక్క కార్మికుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తారని వేచి చూస్తున్నాం.

## హక్కుల కోసం ఉద్యమించాలి ఐఎఫ్టియు వెల్లడి



**ఆత్మకూరు మే 1 ప్రభాతవార్త :** సమాన పనికి సమాన వేతనం దక్కించుకోవాలంటే కార్మికులు ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి సి రాజు విజ్ఞప్తి చేశారు మేడేను పురస్కరించుకొని బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు 138వ మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన కార్మికులను దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు అమెరికాలోని చికాగో నగరంలో 137 సంవత్సరాల క్రితం ఎరుపెక్కిన ఎర్రజెండాతో ఉద్యమాలు నిర్వహించి ఎనిమిది గంటల పని వేతనాలను సాధించుకున్న విషయాన్ని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ అందుకోసం తమ వంతు ప్రయత్నం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి కార్మికుల శ్రమను యాజమానులు యదేచ్ఛగా దోచుకుంటున్న అటు ప్రజాప్రతినిధులు గాని ఇటు కార్మిక శాఖ అధికారులు కానీ చర్యలు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కార్మికులకు హక్కుల సాదన కోసం కార్మికులకు తోడ్పాటున అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కాఇర్మక సంఘం నాయకులు మస్తామని బాలకృష్ణ అరుణోదయ సంఘం నాయకులు సత్యనారాయణ విజయ్ కుమార్ తదితరులతో పాటుగా పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ 39వ అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి



**కల్వకుర్తి,మే 01 ప్రభాతవార్త:**లయన్స్‌క్లబ్ 39వ అధ్యక్షులుగా 2024–25 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్‌క్లబ్ పీఆర్ఓ పాష తెలిపారు. లయన్స్‌క్లబ్ పితామహులు ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ మాజీ మల్టీపుల్‌చైర్మన్ ఎల్‌సీఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్‌రెడ్డి, మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు, రాంరెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి.దామోదర్‌రెడ్డి లయన్ సీనియర్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2024–25 సంవత్సరానికి గాను లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా దోనాదుల మహేష్, కోశాధికారిగా గుజ్జరి నరసింహ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా కే.గోవర్ధన్‌రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా పి.వెంకట్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్ఓగా పాష, టేమర్‌గా బండేల రామచంద్రారెడ్డి, టైల్ ట్విస్టర్‌గా డి.మోహన్‌రెడ్డి, లయన్స్ ముఖ్య సలహదారులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, సంపత్‌కుమార్, ఎం.చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, ఏం. అంజయ్య, సునంద, వి.భిక్షపతి, కే.సత్యం, కే.చంద్రకాంత్‌రెడ్డి, జి.రవికుమార్, టి.సురేందర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్ఓ పాష తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పి.జనార్ధన్‌రెడ్డి, జూలూరు రమేష్, మహేశ్వర్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, కె.రాంరెడ్డి, భావండ్ల వెంకటేష్, బండేల రామచంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, జంగారెడ్డి, అర్ధం మనోహర్, ఎం.చంద్రశేఖర్, కండె ఓంకారం, జూలూరు లింగయ్య, విష్ణు వాస్‌రెడ్డి, హరీష్, లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సానియాను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు హనీస్ కోరారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా అనే విద్యార్థిని ఇంటర్ ఒకేషనల్‌లో 1000/960 మార్కులు సాధించి వనపర్తి టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం వారు సానియాను శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి, పట్టుదలతో చదువుకొని అందరికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చని వారు గుర్తు చేశారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు...

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు...

**ఇటిక్యాల మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుట్టాన్ దొడ్డి గ్రామంలో బజారన్న అనే వ్యక్తి ఆకస్మాతుగా గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సూచన మేరకు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు గ్రామానికి చేరుకొని మృతుని భౌతిక కాయానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ 5 వేలు ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మీ శ్రీనివాసులు, 5 వేలు, కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి 5 వేల రూపాయలను ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, నరసింహులు యాదవ్ మరికొందరు నేతలు నివాళులర్పించారు.

## ఘనంగా మేడే వేడుకలు...



**మక్తల్,మే 01 ప్రభాతవార్త :** పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో నెహ్రూగంజ్ నుండి ఆజాద్‌నగర్‌చౌరస్తా మీదుగా మున్సిపల్ కార్యాలయం దగ్గరకు వచ్చి అక్కడ సుత్తి కొడవలి గుర్తు కలిగిన జెండాను ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కిరణ్ ఆవిష్కరించారు. కార్యక్ర మానికి ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్, ఎఐకెఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద, పిడిఎ స్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భాస్కర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పనిగంటలు తగ్గింపుకై, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిందన్నారు. ఈ పోరాటంలో పోలీసుల కాల్పుల్లో ఎంతో మంది కార్మికులు చనిపోయారు. అమరుల నెత్తుటి సాక్షిగా మే 1ని మేడేగా జరపాలని 1889లో ప్రపంచ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారన్నారు. కార్యక్రమంలో ఆనంద్, నాగప్ప, రాజు, మోహన్‌రెడ్డి, స్కైలాబ్, లక్ష్మణ్, అంజి, కృష్ణయ్య, లింగన్న, గంగన్న, బి. నరసింహ, తాయప్ప, వెంకటయ్య, వెంకటప్ప, నరసింహులు, బాబు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు బిగ్ షాక్..

### కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు.. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు మే 1 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో వలస పర్వం నెలకొంది. భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీకి భారీ షక్ తగిలింది. మండలంలోని బున్యాధి పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యు వనాయకులు వనం మల్లేష్ యాదవ్‌తో పాటు దాదాపుగా 70 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించా రు. గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతయ్య మైమూద్, రాములు యాదవ్, శ్రీరంగపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన పోన్లు లభ్యం:సీఐ నాగార్జున



**కల్వకుర్తి, మే 01 ప్రభాతవార్త:**కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్పీ నాగర్‌కర్నూల్ ఆదేశానుసారం మిస్ అయిన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి గుర్తించి సదరు బాధితులకు బుధవారం సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డిలు బుధవారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా సీఐ నాగర్జున మాట్లాడుతూ సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో చోరికి గురైన, మిస్ అయిన పోన్లను కనిపెట్టడం సులభమన్నారు. సెల్‌ఫోన్లు పోయిన వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సంబంధిత వివరాలను అందించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానంతో చోరికి గురైన ఫోన్లను కనిపెట్టిన పోలీస్ సిబ్బంది చిరంజీవి, దావుద్, నజీర్‌లను సీఐ, ఎస్ఐలు అభినందించారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలి




**అమరచింత మే 1 ప్రభాతవార్త :** చికాగో అమరవారుల స్ఫూర్తితో పోరాటాల ద్వారా కార్మికుల హక్కులను సాధించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎస్ రమేష్,ఏఐటియూసి జిల్లా నాయకులు,శ్యాంసుందర్,ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి,సి రాజు,ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఐయూఫ్ ఖాన్,టిఆర్ ఎస్ కె.వి సంఘాల నాయకులు వేర్వేరుగా వారి జెండా కట్టల దగ్గర బుధవారం అమరచింత మండల కేంద్రంలోని ఆయా జెండా కట్టల దగ్గర ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్మికులకు ఎనిమిది గంటల పని దినాల కోసం ఎర్రజెండా చేత పట్టుకొని చికాగో నగరంలో పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించిన కార్మికుల దినోత్సవం మేడేని ఆయా సంఘాల నాయకులు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేయడానికి కుట్ర పందుతుందని దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వరం పోరాటాలకు సిద్దం కావాలని వారు కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చన్న, వెంకటేష్, జీఎస్ గోపి, అజయ్,ఏఐటియూసీ నాయకులు మల్లేష్, భాస్కర్, కుతుబ్, ఇజ్రాయిల్,రవీందర్, ఐఎఫ్టియు నాయకులు కే రాజన్న,సామేలు,కురుమన్న,జిలాని,ప్రేమ రత్నం,ఐఎన్టియుసి నాయకులు,అయూబ్ కాన్, పెద్ద బాలరాజ్, అరుణ్ కుమార్,శ్యాం, విష్ణు,టిఆర్ఎస్ కె.వి నాయకులు,అబ్రహం,ఏపీ రాజేందర్,జింక రవి,రాజేందర్,చిన్న బాలరాజ్ వీరితో పాటు ఆయా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అమరచింతలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గనంగా మేడే దినోత్సవాలు.

**కల్వకుర్తిటౌన్, మే 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో బుధవారం మే డే వేడుకలు సీఐటీయూ, కార్మిక, కర్షక సంఘాలు, వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో, జీవిత భీమా కార్యాలయ ఆవరణలో సిబ్బంది జెండావిష్కరణ గావించారు. అదే విధంగా సీపీ ఎం, సీఐటీయూ అనుబంధ సంఘాల హమాలీ, పారిశుధ్య, భవన నిర్మాణ, కార్మిక తదితర సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించి మే డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

**జెండా ఎగరవేసిన సీఐటీయూ సంఘం అధ్యక్షులు**

**రేవల్లి మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మేడే సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎల్లమ్మ శాంతయ్య గంగపురి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బంకల గిరిబాబు, రాజు, శంకరయ్య, బాలరాజు, రాములు, పర్వతాలు, ఆంజనేయులు, శేఖర్, రాజు, కురుమయ్య, రాజు, మధు, రాములు, చిన్న రాములు, మల్లయ్య ,రాములు, లింగం బాబు, అంజి, చెన్నయ్య, ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు



పాలమూరు చౌరస్తాలో మే డే జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం



మే డే సందర్భంగా నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాలు

**శ్రీరంగపురం మే 1 ప్రభాతవార్త :** మే డేను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని అంబెద్కర్ చైరస్తాలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కే. వెంకటేష్ జెండాను ఎగుర వేయగా గ్రామంలోని హమాలీ,ఆటో యూనియ్,భవన నిర్మాణ కార్మికులు,అంగన్వాడీ,ఆశ కార్యకర్తలు,గ్రామపంచాయతీ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులు,కర్షకులు ఐక్యంగా ఉంటే తమ హక్కులను సాధించవచ్చన్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ప్రతి కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకుర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల మండల కార్మికులు పాల్గొన్నారు.

**పెబ్బేరు మే 1 ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పెబ్బేరులో ఐఎన్టీయూసి (327) సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక సంఘం నాయకులు వరదరాజు,వీరాచారి,జితేందర్, చంద్ర శేఖర్,యాదగిరి,మైమూద్ భాష,మధు,రామకృష్ణ,కార్మిక సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇటిక్యాల మే 1 ప్రభాతవార్త:** మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో హమాలీ సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎర్రవల్లిలో కార్మికుల యూనియన్ తో కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో ఉండాలని ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకుని హామాలి కార్మికులు చేసిన కష్టంకు తగిన కూలి చెల్లించాలని ఎర్రవల్లి దుకాణ యజమానులకు కార్మికుల సమక్షంలోనే తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు బీచుపల్లి తిరుపతి, తిమ్మప్ప, జగన్, గోవిందు, రవి, హుస్సేన్, యాదన్న, మార్కు రాజు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ సాగర్, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

**మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాల్ని ఉధృతం చేయాలి**

**మాగనూరు, మే 01 ప్రభాతవార్త :** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో 138వ మేడే ఉత్సవాల సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలోని సర్కిల్ దగ్గర సిఐటియు జెండాను ఆవిష్కరించి మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్‌కుమార్ మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్మికులకు నష్టం చేసే కార్పోరేట్లకు లాభం చేకూర్చే విధానాలను అనుసరిస్తూ గత బ్రిటిష్ పాలనలో సాధించుకున్నటువంట కార్మిక సంక్షేమ చట్టాలను కూడా రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లకు తీసుకురావడం జరిగింది. ఈ లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులకు మరింత పనిభారం పెరగడం, సంఘాలను ఏర్పాటు చేసుకునేందుకు ఆటంకాలు ఏర్పరచడం, ఉద్యోగ భద్రత తొలగించడం హక్కుగా కనీస వేతనం పొందే అవకాశాన్ని నీరు కార్చడం చేసింది నరేంద్రమోడీ ప్రభుత్వం అన్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓటుద్వారా కూడా మన వ్యతిరేకతను తెలియజేప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు కారోబార్ అశోక్, హరిజన్ హనుమంతు తిమ్మప్ప కాసిం, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన గంగమ్మ, అనంతమ్మ, భవన నిర్మాణ కార్మికులు కె. మారెప్ప, దాసరిరాజు, బోయరవి, పెద్దింటి రాజు, సిఐటియు నాయకులు ఎస్. ఆంజనేయులు, గొల్ల నరేష్, కె. నరసింహ, బి. నర్సింహులు పాల్గొన్నారు.



ఎర్రవల్లి చౌరస్తాలో జెండాను ఎగరవేసిన అధ్యక్షుడు వెంకటస్వామి



కార్మిక దినోత్సవ నిర్వహిస్తున్న దృశ్యం



మేడే వేడుకలు జరుపుకుంటున్న విద్యుత్ కార్మిక సంఘం

# రాహుల్‌గాంధీ సభను విజయవంతం చేయాలి...

### -యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొడిదల రాము



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొడిదల రాము

**కల్వకుర్తి, మే 01 ప్రభాతవార్త:** ఈ నెల 5న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించే సభకు జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ విచ్చేసిస్తున్నారని, ఈ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాము మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం 5 ఏళ్ల యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్విరామంగా పోరాటం చేశారని, వచ్చేపార్లమెంట్ ఎన్నికల కోసం కూడా బూత్ స్థాయిలో యువజన కాంగ్రెస్ కార్యాచరణ మొదలు పెట్టామని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఎర్రవల్లి సభకు సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ పెద్దలు, మంత్రులు, రాష్ట్ర నాయకులు హజరవుతున్నారని, ప్రతి ఒక్క బూత్ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు ఖచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వెల్టూరి రేణయ్య, నానిగౌడ్, కల్వకుర్తి తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు జావిద్, మహేష్ తదితరులు ఉన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ద్వారానే దేశ సమగ్ర అభివృద్ధి..

### బిజెపి రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



విలేకరుల సమావేశంలో
మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు

**అమరచింత మే 1 ప్రభాతవార్త:** దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారానే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు కామ భరత్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రతి పక్ష పార్టీలు బిజెపి పార్టీపై దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపడితే దేశంలో మతకలహాలు, మతాలకు సంబంధించిన రిజర్వేషన్లు రద్దు చేస్తారని ప్రచారం చేసుకోవడం ప్రతిపక్ష పార్టీలకు తగదని ఆయన హితవు పలికారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 10 ఏండ్లలో దేశంలో ఎన్ని మత కలహాలు జరిగాయో, ఏ మతం రిజర్వేషన్లు రద్దు చేశారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పాలని ఆయన వారిని ప్రశ్నించారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు సహనం కోల్పోయి నరేంద్ర మోడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తక్షణమే మానుకోవాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల నారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బిజెపి మండల అధ్యక్షులు , కురువ హరీష్, బిజెపి పార్లమెంటరీ నాయకులు బురుజు భీమ్‌రెడ్డి, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది గంటల పని కోసం పోరాడి సాధించిన దినం

### భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకటయ్య



మే డే కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటయ్య

**కొత్తకోట మే 1 ప్రభాతవార్త :** 1886 మే 1 న అమెరికా చికాగో నగరంలో హే మార్కెట్లో ఎన్ని పని కోసం లక్షల మంది కార్మికుల ప్రదర్శన పై ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో జరిగిన కాల్పులు రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా ఈ పోరాటస్ఫూర్తితోనే ఎనిమిది గంటల పని దినం సాదించుకున్న రోజు మే ఒకటి అని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకటయ్య అన్నారు. బుధవారం కొత్తకోటలో మే డే సందర్భంగా సీఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవ జెండాను ఎగురవేవారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాథితులుగా వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడు,సి డి సి మైర్మన్ బీసం చెన్న కేశవరెడ్డి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కొత్తకోట మండలంలోని కానాయపల్లి,చర్లపల్లి,కొన్నూర్,గోవిందాహళ్ళి,వడ్డే వాట,అప్పారాల, మీరాసిపల్లి,ముమ్మాల్లపల్లి, రాయినిపేట,నిర్వేన్,పాలెం తదితర గ్రామాల్లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ప్రపంచంలోనే పని హక్కును ఎనిమిది గంటల పని దినాన్ని జీతంతో కూడిన సెలవులను కుటుంబంలో సమాజంలోనూ పని ప్రదేశాల్లో నూ స్త్రీ పురుషులకు సమాన హక్కులు కల్పించడం ప్రసతి ప్రయోజనాలు రక్షణ ఇల్లు కలిగి ఉండే హక్కు ఉచిత విద్య వైద్య సౌకర్యం అందరికి ఉచిత సామాజిక భద్రత ఉచిత విద్య కల్పించాలని పోరాటం జరిగిందని తెలిపారు. భారతదేశంలో మోడీ నాయకత్వన ప్రస్తుతం అంతర్జాతీయ పెట్టుబడిదారులకు లొంగి గత పది సంవత్సరాలుగా ప్రభుత్వరంగ పరిశ్రమలను చౌకగా అమ్మి వేస్తుందని మండిపడ్డారు.కార్పొరేట్లకు 12 లక్షల కోట్ల రుణాలను ప్రభుత్వ బ్యాంకుల చేత మాఫీ చేయించి పేదలపై అప్పుల భారాన్ని మోపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పీ శ్రీను, జనార్ధను,వెంకటయ్య,కురుమన్న,పెద్ద గొల్ల కురుమన్న,నరసింహ,దుప్పటి శ్రీను,లక్ష్మి పంతులు,మల్లేష్ యాదవ్,బాబేలు, అంగన్వాడి యూనియన్ నాయకులు వెంకటేశ్వరమ్మ,వనజ కుమారి,సావిత్రి,బాలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఇంచార్జి తహసిల్దార్

**ఇటిక్యాల మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా పదవ బెటాలయిన్‌లోని సాయుధ చైతన్య పాఠశాలలో జూన్ 9వ తేదిన జరిగే గ్రూప్ 1 పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఎర్రవల్లి మండల ఇంచార్జి తాహసిల్దార్ దరణిషా పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాట్లపై ఆరా తీశారు. ఇంచార్జి ఎంఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడిగండ్ల బండారు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



**మక్తల్,మే 01 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో ఎల్లమ్మ బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సుదూరు ప్రాంతాల నుంచి వచ్చి బండారు ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దేవరి మల్లప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే కిక్ బాక్సింగ్ పోటీలలో కొత్తకోట విద్యార్థుల విజయకేతనం



**కొత్తకోట మే 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియన్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా కి చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు పథకాలు సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నభి తెలిపారు. వీరిలో కటన్ విభాగంలో తేజ బంగారు పథకాలు స్పాయింగ్ విభాగంలో తేజ బంగారు పథకం సాధించారని తెలిపారు. అదే విధంగా మాస్టర్ ఇంతియాజ్ ని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ కరాటే మాస్టర్ ఎండి సలీం, హాజీ, జఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# వేసవి చదువుల పండుగ బాల్యానికి భరోసా

**కెటిదొడ్డి,మే01 ప్రభాతవార్త:** భారత ప్రజలమైన మేము అంటూ హాలు నిండా ఉన్న యువతీ యువకులు భారత రాజ్యాంగ పీఠికను చేతులు ముందుకు చాచి గర్వంగా చదువుతుంటే దేశ యువత సామాజిక స్పృహతో లేరనే వాదనలన్ని తప్పు వానదలని అనిపించింది. జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి, గట్టు మండలాలలో బాలలకు రక్షణగా ఉంటామని ఎండాకాలంలో ప్రతిగ్రామంలో బాలలను ఆట,పాటలు ఆడిస్తూ చదువులో ఆసక్తిని పెంచి మళ్లీ తిరిగి బడికి ఆత్మవిశ్వాసంతో తరగతిలోకి మా మండలాల పిల్లలు అడుగు పెట్టాలని వేసవి చదువుల పండుగ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి దాదాపు 150 మంది యువతి యువకులు తరలివచ్చారు. జిల్లా విద్యాశాఖ ఈ ఉత్సాహాన్ని చూసి ఎంవి ఫౌండేషన్ తీసుకున్న ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ రిసోర్స్ పర్సన్స్ బాలలకు నేర్పే మెలకువలను శిక్షణ ఇవ్వడానికి అనుమతిచ్చారు. శిక్షణ కంటే ముందు యువతీ యువకులకు కార్యక్రమ ఉద్దేశాన్ని చెప్పడానికి గ్రామాలలో యువతీ, యువకులకు సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇలాంటి సమావేశాలు చాలా చూసాము ఏం ఉపయోగపడవు అన్నారు. వారికి తమ గ్రామాలలో ఉన్న పిల్లల గురించి చెప్పడం జరిగింది. పిల్లలు చాలా మంది వివిధ రకాల పనులు చేస్తున్నారని రోజు బడికి పోతున్న పిల్లలకి తరగతికి దగ్గ చదువు రావడం లేదని ఎండాకాలంలో పిల్లలు ఎండకు తిరుగుతూ చదువుకు దూరం పనికి దగ్గర అవుతారని అంతకు ముందు నేర్చుకున్నది కూడా మరిచిపోతారని ఈ పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాస్యులని వారి పిల్లలకు చదువులో సహాయంచేడం తెలియదని వివరించారు. ఇలాంటి నేపథ్యం ఉన్న పిల్లల కోసం రోజుకు రెండు గంటలు స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా బాధ్యత తీసుకోవచ్చాని అని అడిగినప్పుడు వారికున్న సందేహాలను క్లియర్ చేసినాక యూత్ స్పందించి పిల్లలకు నేర్పిస్తే బాగానే ఉంటుంది అన్నారు. రోజు రెండు గంటలు అయితే చెప్పగలుగుతామని అన్నారు అలాగే మా గ్రామ పిల్లలకు మేము చదువుతో పాటు ఆట,పాటలు నేర్పించడం మాకు సంతోషం అన్నారు. ఉదయం చెబుతామని కొంతమంది అన్నారు. మరికొంత మంది సాయంత్రం చెబుతామని



మాట్లాడుతున్న ఎంవి ఫౌండేషన్ అధినేత

అన్నారు. ఈ విధంగా అన్ని గ్రామాల నుండి సమావేశాలు పెట్టి యూత్‌ను ఒప్పించడం జరిగింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఇందులో మహిళా యూత్ ఎక్కువగా ముందుకు రావడం జరిగింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ప్రతిరోజుఊర్లలో సభ్యులు పదకొండు రోజుల పాలమూరు యాత్రలో భాగంగా ఈ రెండు మండలాలలోని కొన్ని గ్రామాల యువతీ యువకులు తమ గ్రామంకోసం ఏదో ఒకటి చేయాలనే స్ఫూర్తి పొందినట్లు చెప్పారు. మొత్తం వంద మంది సిద్ధమయ్యారు. ఇందులో 54 మంది యువకులు 66 మంది యువతులు పాల్గొన్నారు. అందరు కూడా ఇంటర్, డిగ్రీ, బిఈడి, టిటిసి చేసిన వాళ్లు ఉన్నారు.అందరు కూడా తెలుగు, గణితం మీద ప్రభుత్వ ఉపాధ్యాయులతో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ట్రైనింగ్ తర్వాత మరింత ఉత్సాహంతో అందరు పిల్లలకు నేర్పిస్తామన్నారు. ప్రతి గ్రామానికి ఇద్దరు, ముగ్గురు, నలుగురు ముందుకు రావడం జరిగింది. 58 గ్రామాలలో దాదాపు 100 మంది నమోదు చేసుకున్నారు. రెండు మండలాలలో 4500 మంది పిల్లలకు 100 సెంటర్ల ప్రారంభించడం జరిగింది. ఈపిల్లలు 5వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న పిల్లలు వేసవి చదువుల పండుగలో పాల్గొంటున్నారు. మొదలు పెట్టి మూడు నాలుగు రోజులే అయినా యువత



మాట్లాడుతున్న ఎంవి ఫౌండేషన్ అధినేత

పిల్లలతో మమేకమైన తీరు గ్రామస్తులను,తల్లిదండ్రులను అబ్బురపరుస్తుంది. పిల్లల కేరింతలు, ఆటలు, పాటలు, ఈలలతో గ్రామాలు బాల్యానికి భరోసానిస్తున్న యువతీ యువకులకు నీరాజనాలు పడుతున్నారు. వేసవి సెలవులు అయిపోయి మళ్లీ బడులు తెరిచే వరకు ఈ చదువుల పండగ కొనసాగుతుంది. ముగింపు సమావేశంలో గట్టు,కెటిదొడ్డి యువతీ యువకులమైన మేము బాల్యానికి భరోసానిచ్చామని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన మూలసూత్రాల స్ఫూర్తి అయిన సమానత్వాన్ని భావితరాలకు అందిస్తూ సమాజ ప్రజాస్వామీకరణలో తమవంతుగా భాగస్వామ్యం అయ్యామని తలెత్తుకుని గర్వంగా ఈ దేశ యువతకు సందేశం ఇస్తారనే గట్టి విశ్వాసం కలిగింది.యువత తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల అధికారులు సానుకూలంగా స్పందించి అన్ని రకాల సలహాలు, సూచనలు చేయడంతో యువతకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఏప్రిల్ 27వ తేదీ నాటి ప్రారంభ సమావేశంలో ఇంత నిబ్ధతతో ఉన్న యువతీ యువకులతో ముచ్చటించే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఆర్. వెంకట్‌రెడ్డి, జాతీయ కన్వీనర్, ఎంవి ఫౌండేషన్, కెటిదొడ్డి ఎంఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరు కండి

**బాలానగర్,మే 01 ప్రభాతవార్త:** ఈనెల 4వ తేదీన మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గం.లకు సర్వసభ్య సమావేశంనిర్వహిస్తున్నామని ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## గొంగళ్ల రంజిత్ కుమార్‌ని కలిసిన డాక్టర్ మల్లు రవి



**గద్వాల ప్రతినిధి మే1 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి బుధవారం గద్వాల పట్టణంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ నివాసంకు వెళ్లి ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. మల్లు రవి గ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. నడిగడ్డ ప్రాంతంలో పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా బీసీ నినాదంతో పోరాటం చేస్తున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరఫున మాకు పూర్తి మద్దతు తెలపాలని కోరారు.ఇందుకుగాను గొండళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ పై సముచిత స్థానంలో నిర్ణయం తీసుకోవడానికి ఆయా పార్టీ లతో చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు వీరితో పాటు జిల్లా ముఖ్య నాయకులుగద్వాల,ధరూర్, మల్దాకల్, గట్టు, కె.టి దొడ్డి మండలఅధ్యక్షులు,మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయాలి



జెండాను ఆవిష్కరించిన ఐయఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్

**ఇటిక్యాల మే 1 ప్రభాతవార్త :** ఆయన రంగాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఐ.ఎఫ్.టి.యూ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అన్నారు. బుధవారం మే డే ను పురస్కరించుకొని మండల పరిధిలోని కొండేరు,ఎర్రవల్లి గ్రామాలలో జెండాను ఆవిష్కరించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించడం లేదని చాలీచాలని జీతాలతో బ్రతుకు జీవనం సాగిస్తున్నారని మే డే స్ఫూర్తిగా కార్మికులు హక్కుల కోసం పోరాడాలని పాలకుల కుట్రలు తిప్పి కొట్టి కేంద్ర ప్రభుత్వానికి చమరగీతం పాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు అంజి,పుల్లన్న, రామంజనేయులు, చంద్రన్న, అర్జున్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల గురుకులలో 93 శాతం ఉత్తీర్ణత

**గద్వాల ప్రతినిధి మే 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాల స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు యూనిఫా9.7,సిద్రా9.7,సన తహరిన్ 9.5,హాసిని 9.5,సమీన 9.5,వీరికి విద్యార్థులందరికి డీఎండబ్ల్యూ ఓ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ప్రసాద్ రావు ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త ఖాజా బహ్రుద్దీన్,ప్రిన్సిపల్ టి.నవిత ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## కబడ్డీ క్రీడాకారులకు సహకారం



కబడ్డీ నికప్స్‌ను అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,మే 01 ప్రభాతవార్త:** పట్టణంలో వీరభద్ర కబడ్డి క్లబ్ కోచ్ మామిళ్ళ నరసింహ నిర్వహిస్తున్న సమ్మర్ కబడ్డి క్యాంప్ క్రీడాకారులకు నారాయణపేట జిల్లా అథ్లెటిక్స్ సెక్రెటరీ రమణసార్ క్రీడాకారులకు రూ. 5 వేలతో కబడ్డి నికప్స్‌ను అందించారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు అందిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో రమణసార్, కోచ్ మామిళ్ళ నరసింహ, అంబ్రేష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేరళకు బయలుదేరిన క్రీడాకారులు



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 01 ప్రభాతవార్త:** సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు విశ్వ విద్యాలయం క్రీడాకారులు బుధవారం పయనమయ్యారు. కేరళలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నేటి నుంచి ఈనెల 6వ తేదీ వరకు జరిగే పోటీలలో క్రీడాకారులు పాల్గొననున్నారు. పోటీల్లో గెలుపొంది యూనివర్సిటీకి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు ట్రాక్‌సూట్ అందజేశారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, కోచ్ ఎండి జియావుద్దిన్, మేనేజర్ జయప్రదీప్‌కుమార్, మన్యం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రేవల్లి మే1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జడ్.పి.హెచ్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.అంతకన్నా ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం 2003,2004 బ్యాచ్ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాక్షులు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వారి యొక్క పాత జ్ఞాపకాలను సంతోషాలను ఉపాధ్యాయులు విద్యార్థులు అనుభవాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరేంద్ర చారి,రాంజీ నాయక్ నూర్జహాన్,నరేంద్ర మణి 2003,2004 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లాంబాడీల నగర భేరిని విజయవంతం చేయండి

### -బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులునాయక్

**వెల్దండ, మే01 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లాంబాడీల నగర భేరిని విజయవంతం చేద్దామని సింగిల్‌విండో డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులునాయక్, మాజీ ఎంపీటీసీ హన్మంతునాయక్, మాజీ సర్పంచ్ అంజ్యానాయక్‌లు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ హన్మంతునాయక్,మాజీ సర్పంచ్ అంజ్యానాయక్‌లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులునాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సబ్బాండ వర్గాల సంక్షేమంతో పాటు గిరిజనులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. నేడు ఆమనగల్లు పట్టణంలో శ్రీ లక్ష్మి గార్డెన్ లో ఉదయం 10 గంటలకు లాంబాడీల నగర బేరి సభను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగులునాయక్

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని, ఈ సమావేశానికి లాంబాడీ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ధన్‌సింగ్, హన్మంతు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



జడ్చర్లలో మేడే వేడుకల్లో సిఐటియు నాయకులు

**మహబూబ్‌నగర్, మే 1 ప్రభాతవార్త:** మేడే సందర్భంగా జడ్చర్ల పట్టణంలో సిఐటియు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, సిడబ్ల్యుసి, ఎన్‌డిఆర్ నాగసాల, ప్రదేశాల్లో సిఐటియు మేడే జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా సిఐటియు కార్యాలయం, మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ. రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల పాలక వర్గాల దోపిడీ, దాడులు అణిచివేతలను దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న వర్గ ఐక్యతను పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ కాలరాయడానికి పూనుకున్నదన్నారు. ఈ 10 సంవత్సరాల నుంచి ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలక నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి నిరంకుశ ధోరణులు పునరావృతం అవుతున్నాయా అపినిస్తుందన్నారు. బిజెపి వాగ్దానం ధరలు అదుపు చేస్తామని, సంవత్సరానికి రెండు కోట్లఉద్యోగాలు ఇస్తామని చెప్పారని అవేవి జరగలేదన్నారు. భారతదేశం గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లో 2022లో 120 దేశాలకు గాను మనదేశం 107 స్థానంలో ఉండగా 2023లో 125 దేశాల్లో 111 స్థానానికి పడిపోయిందన్నారు. భారతదేశంలో అత్యధిక శాతం పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్న విషయాన్ని స్పష్టం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, సిఐటియు జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆర్.నర్సింలు, సిడబ్ల్యుసి హమాలీస్ దశరథం, రాములు,ఆంజనేయులు,కృష్ణయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మల్లయ్య, ఆశన్న, తిరుపతమ్మ, అంగన్‌వాడి కార్మికులు పద్మమ్మ, యశోద, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఆకుల వెంకటేష్, కృష్ణ, మహేష్, చెన్నకేశవులు, అంజమ్మ, విద్యాసాగర్, యాదయ్య పాల్గొన్నారు.

**భూత్పూర్,మే 1,ప్రభాతవార్త:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో పలు పార్టీలు,కార్మిక సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు.ఏఐటీయూసీ అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యేశమోని శ్రీనివాసులు భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సంఘ కార్యాలయం వద్ద కార్మిక జెండానెగుర వేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక నేతల ఐక్యపోరాటం వల్ల యాజ మాన్యాలు కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలను కల్పించడంతో పాటు వేతనంతో కూడిన వారాంతపు సెలవును కార్మిక పోరాటం మేడే వల్ల సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికులకు తీరని నష్టాల్ని కలుగజేస్తున్నాయని విమర్శించారు.కార్పొరేట్ కంపెనీలు కార్మిక శ్రమను దోచుకుంటూ చట్టాల్ని తమ చుట్టాలుగా మార్చుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రనర్సింహులు,జిల్లా కోశాధికారి అంజనేయులు, భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి యేశమోని తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు సోమ్లు,మండల కోశాధికారులు బాల్‌రాజ్,రంగన్న,బద్రు శేర్పల్లి గ్రామకమిటీ అధ్యక్షులు ఆనంద్, కృష్ణయ్య, వెంకట్‌రాములు, నర్సింహులు,కేశవులు,కప్పెట గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, కార్యదర్శులు గోపాల్,నర్సింహులు, కుర్మయ్య, పుల్లయ్య, ఉపేందర్, శ్రీను,పాతమొల్లర కమిటీ అధ్యక్షులు వెంకటయ్య, చెన్నయ్య, రాజు,మహేష్,కరివెన గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శులు వాసులు,కప్పఅంజనేయులు,రాములు, బాల కృష్ణయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేడే సంబరాలు:** మేడే సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో భూత్పూర్ చౌరస్తాలో కార్మిక జెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను కేంద్రం కాలరాస్తోందని అన్నారు.ప్రతి కార్మికుడికి నెలకు రు.26వేల వేతనం చెల్లించాలని,ఎనిమిది గంటలకు కార్మికులకు అదనంగా పని చేస్తే అదనపు వేతనం చెల్లించాలని,కార్మిక చట్టాలను పరిరక్షించేందుకు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని నవీన్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిన నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,అబుబాకర్ సిద్ధిఖీ,సాయి యాదవ్, మునుస్వామి, బజార్ పరుశురాం,మండి రాము,అంజి,మ్యాథరి రాము తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి,మే1 ప్రభాతవార్త:** ప్రపంచాన్ని బతికించడానికి సూర్య చంద్రులు కార్మికుల్లా పని చేస్తుంటే, ప్రపంచాన్ని నడపించడానికి కోట్లాది మంది కార్మికులు సూర్య చంద్రుల్లా రాత్రింబవళ్ల కష్టపడుతున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకన్న అన్నారు. మేడే ఉత్సవాల్లో భాగంగా సిఐటియు జెండాను బిజినపల్లి పాలెం గ్రామంలో ఎగురవేసి మాట్లాడారు. భక్తుల వెంకన్న మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోగలుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ కార్యదర్శి మందడి అమరేందర్, మాజీ సర్పంచ్‌లు చిక్కంద్ర రాములు, బోనాసి రామకృష్ణ, శేఖర్, రామదాసు,కిరణ్, రాజు,సత్యం,చందు,దశరథం, అర్జున్ మల్లికార్జున్, కృష్ణయ్య, మహబూబ్, ఆశా వర్కర్, జయమ్మ, బొల్లం మల్లేష్, గౌండ్ల మైబూస్, శ్రీరామ్, రామచంద్రయ్య, స్వామిరెడ్డి, వెంకటయ్య, బుచ్చయ్య, మశన్న, శ్రీశైలం, కొండయ్య, రామచంద్రయ్య, రామేశ్వరమ్మ, అంజనమ్మ, బంగారమ్మ, అలివేలమ్మ, ఎల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మేడే ఉత్సవాలను జరుపుకుంటున్న కార్మికులు

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : డిఎంహెచ్‌ఓ



ఉద్యోగులతో మాట్లాడుతున్న డాక్టర్ జయ చంద్రమోహన్

**వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త :** గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో గల జిల్లా పాలియేటివ్ కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా జయచంద్ర మోహన్ సందర్శించి అక్కడ రోగులతో మమైకం అవుతు ఇక్కడ అందుతున్న వైద్య సేవల గురించి అడగుతు,సెంటర్ల ఉన్న సిబ్బందితో సమీక్ష నిర్వహించి వయోవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని,సమయపాలన పాటించి,పేషంట్లకు మంచి ఆరోగ్యఅలవాట్లు గురించి అవగాహనకార్యక్రమాలు చేయాలని సూచించారు ప్రత్యేకించి క్యాన్సర్ బారిన పడిన వ్యాధిగ్రస్తులకు మనోధైర్యం నింపుతు వైద్యసేవలు అందించాలని ఆదేశించానారు ఈ కార్యక్రమంలో పాలియేటివ్ కేర్ దీపిక,ఫీజియోథెరపి డాక్టర్లు మారుతి,స్వప్న ,కో ఆర్డినేటర్ మహేశ్వర చారి సాఫ్ట్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ ఓబులేష్

**వెల్దండ, మే 01, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచి ఉపాధి కల్పించాలని ఆర్డీఓ ఓబులేష్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారంఉపాధి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టీఎలు, ఫీఎలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డీఓ ఓబులేష్, డీపీఓ కృష్ణలు హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో 150 మంది కూలీలకు తక్కువ కాకుండా చూడాలని, ఒక్కరికి రూ.200 నుంచి రూ.300లు చెల్లించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, టెంట్లు, హెల్త్ కిట్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ సునిత తదితరులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలో మండల టాపర్‌గా ఎన్నికైన భూమికను సన్మానించిన సిపిఎం నాయకులు



**వీపనగండ్ల మే 1 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షల్లో గోపాల్దిన్నె గ్రామనికి చెందిన ఎం ఉషన్ కుమార్తె అయిన యం భూమిక వీపనగండ్ల మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 9.5 మండల టాపర్‌గా వచ్చినందుకు బుధవారం నాడు సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వద్యార్థి భూమికను సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో చదివి మంచి మార్కులు తీసుకురావడం ద్వారా కుటుంబానికి,అదేవిధంగా గ్రామానికి మంచి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పట్టుదలతో మంచి చదువులు చదివి ఉన్నంత స్థాయికి చేరుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డిబాల్ రెడ్డి,నాయకులు శేఖర్ రెడ్డి, నిరంజన్,వెంకటయ్య,భాస్కర్,కురుమయ్య,వెంకటయ్య,చిన్నదర్గా, మద్దిలేట తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**బిజినపల్లి,మే 01 ప్రభాతవార్త:** రైతులకు కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు పేర్కొన్నారు. ఏడిఎ రమేష్‌బాబు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరకే అమ్మలని సూచించారు. నిబంధనలు పాటించకుంటే డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. రైతులు ఏదికొన్నా రసీదు తప్పక ఇవ్వాలని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్‌శాఖఆధ్వర్యంలో చర్యలుచేపడతామని హెచ్చరించారు. ఎక్కడైనా నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తప్పవని సూచించారు. సమావేశంలో ఏఓ నీతి మండలంలోని ఎరువులు, విత్తనదుకాణదారులు, డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న అధికారులు

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**వెల్దండ, మే 01, ప్రభాతవార్త:** మండల పరిధిలోని భైరాపూర్ గ్రామం లో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల తానేష్‌యాదవ్ రూ.10,116లను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు చర్యలు చేపట్టాలన్నారు.

## డబ్బాను తొలగించి మాకు న్యాయం చేయండి



మున్సిపల్ చైర్మన్ మహేష్‌కి వినతి పత్రం ఆటో యూనియన్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త :** గతంలో రాజీవ్ ఆటో యూనియన్ కోసం స్థలం కేటాయించిన విషయం అందరికి తెలిసిందే అయితే మున్సిపల్ తీర్మానంతో లలిత కళాతోరణం సమీపంలో ఉన్న స్థలాలలో మున్సిపల్ అధికారులు డబ్బాలు ఏర్పాటు చేశారు. అర్హులైన వారికి డబల్ కేటాయించి కిరాయిలు తీసుకుంటున్నారు. అయితే గతంలో రాజీవ్ ఆటో యూనియన్ కోసం కేటాయించిన స్థలంలో అక్రమంగా డబ్బాను ఏర్పాటు చేసి కిరాయిలు దండుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా డబ్బాను ఏర్పాటు చేసిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి కి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బుధవారం అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ మహేష్‌కి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మాగనూరు, మే 01 ప్రభాతవార్త :** కృష్ణ మండల కేంద్రంలోని గుడవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రేణుక ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 9.8 జిపిఎ మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం మాజీ సర్పంచ్ జి. మహాదేవమ్మ తనయుడు ఆంజనేయులు రేణుకకు, వారి తల్లిదండ్రులను అభినందించి శాలువాతో విద్యార్థినిని సన్మానించడం జరిగింది. ఆమె పై చదువుల కోసం 50 వేల నగదును అందించడం జరిగింది. ఇలాంటి పై చదువులు చదివి మన గ్రామానికి, మండలానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అభినందించడం జరిగింది.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సిఐ



**మాగనూరు, మే 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నేడు మాగనూరులో ఉన్నటువంటి పోలింగ్ బూతులను సిఐ, ఎస్సై అబ్దుల్‌ఖాదర్ పరిశీలించారు. జరగబోయేటటువంటి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ బూతుల దగ్గర నేడు జరగబోయేటటువంటి పార్లమెంట్ ఎన్నికలలో ఏ విధమైనటువంటి ప్రమాదాలు జరగకుండా, పోలింగ్ బూతులను పరిశీలించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సభ స్థల పరిశీలన



**కొత్తకోట మే 1 ప్రభాతవార్త :** కొత్తకోటలో మున్సిపాలిటీ కేంద్రంలో ఈ నెల 4 న సాయంకాలం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఎలిఫ్యాడు స్థలాన్ని పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తకోటలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కొత్తకోట చౌరస్తా కార్నర్ మీటింగ్ ఏర్పాట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటిసి బాబు, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, శేఖర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మీషెక్, నవీన్, రాములు, అంజన్న యాదవ్, డి రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటుహక్కు వినియోగించండి

### ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్

**చిన్నచింతకుంట, మే 01 ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐటిబిపి సాయుధ బలగాలతో చిన్నచింతకుంట, పర్దీపూర్, లాల్‌కోట, ఉంద్యాల గ్రామాలలో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కవాతులో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సై ఆర్.శేఖర్ తదితరులు ఉన్నారు.

**మద్యం పట్టివేత.. కేసు నమోదు**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్రమంగా మద్యం అమ్మకాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బురాన్ అక్రమంగా 11 లీటర్ల మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త :** హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను మే 3 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఫైనల్ ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఓటరు సమాచార స్లీప్‌లను ఓటర్లకు అందజేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఓటరు గైడ్ సైతం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ఓటర్లను జాబితాలో మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ఓటర్లను జాబితాలో మార్కింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మే 3వ తేదీ నుండి నుండి జిల్లాలో హోమ్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని రూట్ వారీగా హోమ్ ఓటింగ్ నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి మే 3వ తేదీ నుండి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్



మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 01 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి మంచిగా చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని డీఈఓ రవిందర్ కోరారు. కస్తూర్బా గాంధి బాలిక విద్యాలయం మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన ఎంసెట్ కోచింగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడారు. నెల రోజులుగా మహబూబ్‌నగర్ పట్టణంలోని కస్తూర్బా గాంధి విద్యాలయంలో నిర్వహించిన కోచింగ్ అభ్యసించి ఇక్కడ నిర్వహించిన కోచింగ్ అభ్యసించి ఇక్కడ నిర్వహించిన క్యాంపులో హాజరైన ప్రతి విద్యార్థి రాబోయే ఎంసెట్ పరీక్షలు బాగారాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్షసాధన కొరకు కృషి చేయాలని తెలిపారు. క్యాంపు నిర్వహణను చక్కగా నిర్వహించిన అర్బన్ కెజిబివి ప్రత్యేక అధికారి శంకరమ్మను కోచింగ్‌లో పాఠాలు బోధించిన పిజిసి ఆర్టిలను ట్యూటర్స్‌గా బాధ్యతలు నెరవేర్చన అందరూ పిజిసియార్టీలను అభినందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సిఎంఓ బాలుయాదవ్, బైకాని ఏఎంఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకై పోరాడుదాం..!

### టిఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పి.యాదగిరి



మాట్లాడుతున్న టిఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పి. యాదగిరి

**చిన్నచింతకుంట, మే 01 ప్రభాతవార్త:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో టిఎఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే జెండాను టిఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పి. యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మికుల చట్టాలను, హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కార్మిక 44 చట్టాలను తీసివేసి నాలుగు కోడ్‌లను తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. 8 గంటల పని దినాలను తీసివేసి 12 గంటలు పని చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చట్టాలను రద్దుచేసి గతంలో ఉన్న చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తనూరు సమీపంలో ఉన్న ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ కంపెనీ నుంచి ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులకై సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బాలరాజ్, చెన్నయ్య, నరసింహులు, పద్మ, నాగమణి, అలివేల, ఉత్తమ్మ, లక్ష్మి, కృష్ణయ్యలతో పాటు వివిధ గ్రామాల టిఎఫ్‌టియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిబిరాలను ప్రారంభించిన జిల్లా క్రీడాధికారి



**గద్వాల ప్రతినిధి మే1 ప్రభాతవార్త:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే ఒకటి నుండి మే 31 వరకు వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి బీఎస్ ఆనంద్ తెలిపారు.. జోగులాంబ గద్వాల్ జిల్లా, జిల్లా కేంద్రం గద్వాల్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాలలో మే ఒకటి నుండి 31 వరకు వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తున్నారు. గద్వాల్ పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో బుధవారం వివిధ క్రీడలకు సంబంధించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా క్రీడల అధికారి బి.ఎస్.ఆనంద్ అధ్యక్షతన వేసవి క్రీడా శిబిరాలను ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల వల్ల క్రీడాకారులలో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకునేందుకు క్రీడల పట్ల వారి యొక్క మక్కువను బయట పెటేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు మరింత పురోగతిని సాధించేందుకు ఈ వేసవి క్రీడ శిబిరాలను ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. క్రీడాకారులు, నూతనంగా క్రీడల పట్ల ఇష్టం ఉన్నావారు ఈ వేసవికాలం శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్ర అంతరాష్ట్ర స్థాయిలో పాల్గొని పథకాలను సాధించి నేడు 10 వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైన క్రీడాకారులను ఈ సంతర్భంగా సన్మానించారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని కోరారు. నేటి నుండి జిల్లా వ్యాప్తంగా 10 వేసవి క్రీడ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు మండలాలలో వివిధ క్రీడ శిబిరాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వాలీబాల్, మనోపాడ్, ఎల్కూర్‌కబడి చనుగొనిపల్లి, అతలిటిక్స్ పోడూరు, దరూర్, కోకో పాలపాలెం, క్రికెట్, గద్వాల్, ఫుట్బాల్ మల్దకల్, గద్వాల్, తైక్వాండో ఐజ, ధరూర్, మండలాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జి ఎఫ్ జీసెక్రటరీ పి జితేందర్, పాలమూరు యూనివర్సిటీ రిటైర్డ్ పిడీ బాలరాజు గౌడ్, రిటైర్డ్ పి ఈ టి వీర వసంత రాయుడు, జోగులాంబగద్వాల జిల్లాతైక్వాండో జనరల్‌సెక్రటరీ కే శ్రీహరి, జోగులాంబ గద్వాల జిల్లా క్రికెట్ అసెసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీను, పి ఈ టి సంఘ అధ్యక్షులు కృష్ణయ్య, శ్రీనివాసులు, కే. నరసింహరాజు, ఎం.నాగేష్ బాబు, రఘు, రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడలకు సంబంధించిన కూచులు, క్రీడాకారులు పాల్గొన్నారు.







వేసవి క్రీడా శిక్షణ శిభిరంను ప్రారంభించిన క్రీడాశాధికారి బీఎస్ ఆనంద్

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మే1 ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్న తాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల సంపిణీ, తదితర అంశాల పై జిల్లా ఎన్నికలఅదికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావే శంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామచందర్, ఎన్నికల విభాగం పర్యవేశకులు నరేష్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్ని కల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటి లో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాల నై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టర్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించడం జరిగిందని, అలాగే ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్‌కు అందేలాబూత్ స్థాయి అధిరారులతో పంపిణీ చేస్తున్నా మని, హోమీ ఓటింగ్, పోస్టర్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించుకునే వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలి పారు. జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామని, హోమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 1950టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. లోక్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



జెండావిష్కరణలో టీఎంఎస్‌ఆర్‌యు నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చేపట్టిన ర్యాలీకి తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ (టీఎంఎస్‌ఆర్‌యు) మద్దతు పలికింది. అంతకు ముందు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ.రాజుభట్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సభ్యుడు మల్లికార్జున్, జిల్లా సెక్రెటరీ శోభన్ యాదవ్, ట్రెజరర్ బి.మారుతి రామ్, కమిటి సభ్యులు అమరేందర్‌రెడ్డి, జి. శివకుమార్, భానుప్రకాష్, భద్రయ్య, రమేష్, ఇమ్రాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



**వెల్దండ, మే 01, ప్రభాతవార్త:** కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతోందని 1104 కార్మిక యూనియన్ మండల అధ్యక్షులు బంగారి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు బంగారి ఆధ్వర్యంలో జెండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను బలోపేతం చేసి కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సేవలు అందేలా చూడాలని, పరిశ్రమల్లో వేతనాలు పెంచాలన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు విజయేందర్, లక్ష్మణ్, రాజు, నర్సిరెడ్డి, నాగేందర్, యాదయ్య, రామకృష్ణ, సాంబశివుడు, నాగేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**ఉప్పునుంతల, మే 01 ప్రభాతవార్త:** కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సిఐటియు నాయకులు చింతల నాగరాజు ఆధ్వర్యంలో అచ్చంపేట, ఉప్పునుంతల ప్రధాన రహదారిలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతల నాగరాజు, హబీబ్, మెడమోని అర్జున్, జంగయ్య, జహంగీర్, మేకల బాల్‌రాం, పెద్దయ్య, రాంబాబు, బాల్‌రాజు, బర్ల భాస్కర్, హమాలీసంఘం సభ్యులు పాల్గొన్నారు.



**వీపనగండ్ల మే1 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో మేడే సందర్భంగా సిఐటియు జెండాను హమాలీ సంఘం అధ్యక్షులు రాములు ఎగరవేశారు. మేడే కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి. కృష్ణయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు బాలస్వామి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మాట్లాడుతూ కార్మిక రక్తంలో ఎగిరిన ఎర్రజెండాను ఎనిమిది గంటల పని దినాలకై పోరాటం చేసినటువంటి సందర్భంగా మే 1న మేడే ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని. ఈ సందర్భంగా వారు అన్నారు. ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ వారికి అనుకూలంగా పని భారాన్ని పెంచుతున్నాయని. ఈ సందర్భంగా తెలిపారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు పరిపాలన విధానాన్ని కొనసాగిస్తున్నాయని నూటికి 95 శాతం ఉన్న పేదలకు యొక్క శ్రమను దోచుకునే ఐదు కుటుంబాలకు దోచి పెడుతున్నారని దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు రైతులు కార్మికులు పోరాటాలు నిర్వహించి వారి హక్కులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ జెండా ఆవిష్కరణ సందర్భంగా గ్రామ కన్వీనర్ వెంకటయ్య, శాఖ కార్యదర్శులు ఆశన్న, ఈశ్వర్, రామన్ గౌడ్, నాయకులు వెంకటేశ్ గౌడ్, రామకృష్ణ, నవీన్, వెంకన్న గౌడ్, తిరుపతయ్య, శ్రీనివాసులు, హమాలీ సంఘం నాయకులు మీసాల శ్రీనివాసులు, ఈశ్వరయ్య, నారాయణ , బిచ్చయ్య ఆటో యూనియన్ నాయకులు జీపు కుర్మయ్య, మీసాల వీరస్వామి, పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**శ్రీరంగపురం మే 1 ప్రభాతవార్త :** మే డేను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని అంబెద్కర్ చైరస్తాలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కే. వెంకటేష్ జెండాను ఎగుర వేయగా గ్రామంలోని హమాలీ, ఆటోయూనియ్, భవన నిర్మాణకార్మికులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఐక్యం గా ఉంటే తమ హక్కులను సాధించవచ్చున్నారు. కార్మికులు చాలిచా లని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ప్రతి కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకుర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల మండల కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**బాలానగర్, మే 01 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కోరారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి గ్రామం నుండి భారీ మెజార్టీ ఇస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ

**ఉప్పునుంతల, మే 01 ప్రభాతవార్త:** ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికలు కావడంతో తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉప్పునుంతల తహసిల్దార్ శ్రీకాంత్, ఉప తహసిల్దార్ సరస్వతిలు గ్రామాలలో ఉన్న బిఎల్‌ఓలను అవగాహన కల్పిస్తూ ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. వారితో పాటు మండల రెవెన్యూ అధికారులు పూర్తిగా గ్రామాలలో ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఉన్నారు.

